ANN తెలుగు

Follow: @ANNTELUGU

REGISTERED NUMBER: APTEL/2014/58382

05-08-2025

# మహా పత్రిక

తిరుపతి, హైదరాబాద్

సంపుటి- 22 సంచిక- 242 పేజీలు-04 వెల-రూ.6

PUBLISHED FROM TIRUPATI | HYDERABAD

మంగళవారం

WWW.EPAPER.MAHAADAILY.COM








































EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020, PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com

ANN తెలుగు

Follow: @ANNTELUGU

REGISTERED NUMBER: APTEL/2014/58382

05-08-2025

# మహా పత్రిక

తిరుపతి, హైదరాబాద్ సంపుటి- 22 సంచిక- 242 పేజీలు-04 వెల-రూ.6

PUBLISHED FROM TIRUPATI | HYDERABAD మంగళవారం WWW.EPAPER.MAHAADAILY.COM



## బీసీ బిల్లు కోసం చలో ఢిల్లీ

### కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు రాష్ట్ర నేతలు హస్తిన బాట

నేడు పార్లమెంటులో కాంగ్రెస్ ఎంపీలు వాయిదా తీర్మానం


6న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నా.. 7న రాష్ట్రపతికి వినతిపత్రం

రిజర్వేషన్లను రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించినా కేంద్రం మోకాలడ్డుతోంది: మీనాక్షి

వివరాలు 4లో

**టాప్ న్యూస్**

### భారత్‌పై మరిన్ని సుంకాలు విధిస్తా..



- సంచలన ప్రకటన చేసిన డొనాల్డ్ ట్రంప్
- మరోసారి ఆక్రోశం వెళ్లగక్కిన అమెరికా ప్రెసిడెంట్

04

### మెగా కోడలు ఉపాసనకు కీలక బాధ్యతలు



- స్పోర్ట్స్ హబ్ ఆఫ్ తెలంగాణ కో చైర్మన్‌గా నియామకం
- సంతోషం వ్యక్తం చేసిన ఉపాసన

04

### బీసీలకే 42% రిజర్వేషన్లు అమలు చేస్తామంటే మద్దతిస్తాం



- మీకు చిత్తశుద్ధి ఉంటే ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్లు ఇవ్వొద్దు
- ఢిల్లీలో ధర్నా పేరుతో కాంగ్రెస్ దొంగ నాటకాలు
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు

04

SRI GOLD
TRUSTED GOLD BUYERS

**బంగారం ధరలు**

| | |
|---|---|
| 24 క్యారెట్ | 99,930 |
| 22 క్యారెట్ | 91,600 |
| సిల్వర్ (కేజీ) | 1,16,000 |



మహ్మద్ సిరాజ్

### అద్భుతం

- ఐదో టెస్టులో టీమిండియా సంచలన విజయం
- 6 పరుగుల తేడాతో విక్టరీ.. ఐదు టెస్టుల సిరీస్ 22తో సమం
- కీలక వికెట్లు పడగొట్టి ఇంగ్లండ్ పతనాన్ని శాసించిన సిరాజ్

వివరాలు 4లో




# కాళేశ్వరంలో 70 వేల కోట్లు నీళ్ళ పాలు



### కాళేశ్వరం ఆర్థిక అవినీతితో నిండిన విఫల ప్రణాళిక

### 38 వేల కోట్ల ప్రాజెక్టు లక్షా 10వేల కోట్లకు తీసుకెళ్ళారు

నిపుణుల కమిటీ అవసరం లేదన్నా పట్టించుకోలేదు

- దుమ్ముదులిపిన కాళేశ్వరం కమిషన్..ఆ మూడూ.. కేసీఆర్ ఏకైక నిర్ణయం
- ప్రాజెక్టు తప్పిదాలకు కేసీఆరే బాధ్యుడు.. ఏజెన్సీలు, అధికారులు కలిసి కుట్ర పన్నారు
- కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణమే అవసరం లేదన్న నిపుణుల కమిటీ
- లోపభూయిష్టమైన డిజైన్లు.. లోపభూయిష్టమైన నిర్మాణం..
- మాన్యువల్స్ లేవు.. ఒప్పందాలు లేవు..
- భారీగా నిధుల దుర్వినియోగం.. హరీష్, ఈటలకూ పాత్ర
- కాళేశ్వరం కమిషన్ నివేదికలో సంచలనాలు..
- స్మితా, జోషి, మురళీధర్ సహా పలువురి పాత్ర

04

“ **హైదరాబాద్ - మహా :** తాతల నాటి తాలిపేరు నిలబడ్డది.. మరి మేడిగడ్డ కు ఏమైంది ?? మొత్తం ప్రాజెక్ట్ లో వెన్నెముక మేడిగడ్డ. అంత పెద్ద పిల్లర్ లు నిట్ట నిలువుగా చీలిపోయాయి. వెన్ను పూస విరిగాక మిగతావి ఉంటుందా ? నదులకు నడక నేర్పడానికి.. 38వేల కోట్ల ప్రాజెక్టును 1.10లక్షల కోట్ల కు పెంచి, ప్రజాధనం అడ్డగోలుగా ఖర్చుచేసి.. కేసీఆర్ ఆధునిక భారతదేశ చరిత్రలో ఎవరూ సాహసించని భారీ తప్పిదానికి పాల్పడ్డాడని జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదిక ఆధారంగా నీటిపారుదల రంగం నిపుణులు విశ్లేషిస్తున్నారు. కాటన్ కట్టిన ధవళేశ్వరం కూడా ఇప్పటికీ చెక్కు చెదరలే.. కానీ వేలకోట్ల దుర్వినియోగం చేసి నిర్మించిన ప్రాజెక్టు మూడేళ్ళకే ఫక్కున పగలడం, కుంగడం అవినీతి.. అక్రమం, ప్రజలపై, ప్రజాధనంపై నిర్లక్ష్యం కాక మరేంటి? గడిచిన డెబ్బై ఏళ్ల లో ప్రపంచ ప్రసిద్ధ నాగార్జున సాగర్, శ్రీశైలం, జూరాల, యల్లంపల్లి, కడెం, సరళ సాగర్ ఇన్ని ప్రాజెక్ట్ లు నిలబడగా లేంది మేడిగడ్డ మాత్రమే ఎందుకు కూలింది? మన ముందు తరాల వాళ్ళు ప్రజల సంక్షేమం కోసం పనిచేశారు కానీ మీరు అంటూ సామాజిక మాధ్యమాలతో పాటు వివిధ వేదికలలో నివేదిక బయటికి వచ్చిన నాటి నుండీ కేసీఆర్ పై తీవ్ర విమర్శలు చేస్తున్నారు.

### ఈటల తప్పుడు సమాచారం ఇచ్చారు!

- అప్పుడు ఆర్థిక మంత్రిగా నిర్లక్ష్యంగా వ్యవహరించారు
- తేల్చి చెప్పిన పీసీ ఘోష్ కమిషన్

04

**స్టాక్ మార్కెట్**

| | |
|---|---|
| సెన్సెక్స్ ↗ | 80,599.91 |
| నిఫ్టీ ↗ | 24,565.35 |

**ఈరోజు చికెన్ ధరలు**

1 కేజీ రిటైల్ ధర

| చికెన్ | స్కిన్ లెస్ | బోన్ లెస్ |
|---|---|---|
| 180 | 220 | 230 |

హోల్ సేల్ ధర


| చికెన్ | స్కిన్ లెస్ | బోన్ లెస్ |
|---|---|---|
| 160 | 200 | 210 |

**ఈరోజు గుడ్డు ధరలు**

| | 1 పీస్ | ట్రే |
|---|---|---|
| ఎన్ఈసీసీ గుడ్డు ధర | 4.3 | 129 |
| హోల్ సేల్ గుడ్డు ధర | 4.3 | 129 |
| రిటైల్ గుడ్డు ధర | 4.64 | 139.32 |

## పోరాట యోధుడు గురూజీ

### శిబు సోరెన్ మృతిపై ముఖ్యమంత్రి సంతాపం



హైదరాబాద్, మహా : జార్ఖండ్ ప్రత్యేక రాష్ట్ర సాధనలోనూ, గిరిజన సమస్యల పరిష్కారం లోనూ మడమ తిప్పని పోరాటం చేసిన యోధుడు గురూజీ శిబు సోరెన్ అని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి కొనియాడారు. జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి శిబుసోరెన్ మృతిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. వడ్డీ వ్యాపారుల ఆగడాలు, మాదక ద్రవ్యాల వ్యతిరేక పోరులోనూ శిబు సోరెన్ తనదైన ముద్ర వేశారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.. చిన్న రాష్ట్రాల ఏర్పాటుకు శిబు సోరెన్ ఎప్పుడూ మద్దతు తెలిపేవారని... తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి సైతం చివరి వరకు ఆయన మద్దతుదారుగా నిలిచిన విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ఆదివాసీ సమాజానికి గురూజీ చేసిన సేవలు చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోతాయని సీఎం తెలిపారు. ఎనిమిది సార్లు లోక్‌సభ ఎంపీగా, రెండు సార్లు రాజ్యసభ సభ్యునిగా, జార్ఖండ్ ముఖ్యమంత్రిగా ఎనలేని సేవలు అందించారని సీఎం తెలిపారు. శిబు సోరెన్ కుమారుడు, జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్, ఆయన కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సానుభూతి తెలియజేశారు.

## తప్పు మొత్తం కేసీఆర్ దే..

### మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**హైదరాబాద్, మహా :** మాజీ సీఎం కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడే మేడిగడ్డ కూలిపోయిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. సోమవారం మీడియాతో మాట్లాడారు. గత ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్ట్ కోసం అధిక వడ్డీలతో రూ.84వేల కోట్లు అప్పు తెచ్చిందని తెలిపారు. రుణాలు తెచ్చే విషయంలో అప్పటి బీఆర్ఎస్ నాయకులు అవకతవకలకు పాల్పడ్డారని విమర్శించారు. తుమ్మిడిహట్టి దగ్గర ప్రాజెక్ట్ కట్టాలని గతంలో నిర్ణయించినట్లు మంత్రి ఉత్తమ్ గుర్తు చేశారు. రూ.38వేల కోట్లతో తుమ్మిడి హట్టి దగ్గర ప్రాజెక్ట్ చేపట్టాల్సి ఉందన్నారు. కానీ బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చి స్థలాన్ని మార్చిందన్నారు. 16లక్షల ఎకరాలకు నీరు ఇచ్చేలా డిజైన్ చేశారని పేర్కొన్నారు. కానీ కేసీఆర్ సీఎం అయ్యాక ఇష్టానుసారం డిజైన్లు మార్చేశారని మండిపడ్డారు. మేడిగడ్డ డిజైన్, నిర్మాణం అన్నీ కేసీఆరే చేశారని స్పష్టం చేశారు.

మిగతా 2లో

కాళేశ్వరం కమిషన్ కాదు..

## కాంగ్రెస్ కమిషన్

### కొందరు నాయకుల అరెస్ట్ లు ఉండొచ్చు... భయపడొద్దు

కాళేశ్వరం ప్రయోజనాలు ప్రజలకు వివరించాలి

ఫామ్ హౌజ్ లో ముఖ్యనేతలతో భేటీలో కేసీఆర్.. నేడు హరీష్ పవర్ పాయింట్ ప్రజంటేషన్



**హైదరాబాద్, మహా :** అది కాళేశ్వరం కమిషన్ కాదు.. కాంగ్రెస్ కమిషన్ అని మాజీ సీఎం కేసీఆర్ వ్యాఖ్యానించారు. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై కమిషన్ నివేదికను పవర్ పాయింట్ ద్వారా ప్రజెంటేషన్ చేశారు. అదే సమయంలో మెదక్ జిల్లా ఎర్రవల్లిలోని తన ఫామ్ హౌస్‌లో పార్టీ ముఖ్య నేతలతో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ కీలక సమావేశం నిర్వహించారు.

మిగతా 2లో

# కాళేశ్వరంలో 70 వేల కోట్లు నీళ్ళ పాలు

(హైదరాబాద్ - మహా )

తాతల నాటి తాలిపేరు నిలబడ్డది.. మరి మేడిగడ్డ కు ఏమైంది ?? మొత్తం ప్రాజెక్ట్ లో వెన్నెముక మేడిగడ్డ. అంత పెద్ద పిల్లర్ లు నిట్ట నిలువుగా చీలిపోయాయి. వెన్ను పూస విరిగాక మిగతావి ఉంటుందా ? నదులకు నడక నేర్పడానికి.. 38వేల కోట్ల ప్రాజెక్టును 1.10లక్షల కోట్లకు పెంచి, ప్రజాధనం అడ్డగోలుగా ఖర్చుచేసి.. కేసీఆర్ ఆధునిక భారతదేశ చరిత్రలో ఎవరూ సాహసించని భారీ తప్పిదానికి పాల్పడ్డాడని జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదిక ఆధారంగా నీటిపారుదల రంగం నిపుణులు విశ్లేషిస్తున్నారు. కాటన్ కట్టిన ధవళేశ్వరం కూడా ఇప్పటికీ చెక్కు చెదరలే.. కానీ వేలకోట్ల దుర్వినియోగం చేసి నిర్మించిన ప్రాజెక్టు మూడేళ్ళకే ఫక్కున పగలడం, కుంగడం అవినీతి.. అక్రమం, ప్రజలపై, ప్రజాధనంపై నిర్లక్ష్యం కాక మరేంటి? గడిచిన డెబ్బై ఏళ్ల లో ప్రపంచ ప్రసిద్ధ నాగార్జున సాగర్, శ్రీశైలం, జూరాల, యల్లంపల్లి, కడెం, సరళ సాగర్ ఇన్ని ప్రాజెక్ట్ లు నిలబడగా లేంది మేడిగడ్డ మాత్రమే ఎందుకు కూలింది? మన ముందు తరాల వాళ్ళు ప్రజల సంక్షేమం కోసం పనిచేశారు కానీ మీరు అంటూ సామాజిక మాధ్యమాలతో పాటు వివిధ వేదికలలో నివేదిక బయటికి వచ్చిన నాటి నుండీ కేసీఆర్ పై తీవ్ర విమర్శలు చేస్తున్నారు. 38వేల కోట్ల ప్రాజెక్టును అవసరం లేకున్నా ఊరుపేరు అంచనాలు మార్చి 1.10లక్షల కోట్లకు తీసుకెళ్ళారని కాళేశ్వరం కమిషన్ సంచలన విషయాలు వెల్లడించింది.

**ఇదీ నివేదిక పూర్తి సారం**

ఇది కాళేశ్వరం ప్రాజెక్ట్ కమిషన్ ఆఫ్ ఎంక్వైరీ తుది నివేదికకు సంబంధించిన పత్రం

**సారాంశం :**

జస్టిస్ పినాకీ చంద్ర ఘోష్ నేతృత్వంలోని విచారణ కమిషన్, కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా మెడిగడ్డ, అన్నారం, సుందిల్ల బేరేజీల ప్రణాళిక, రూపకల్పన, నిర్మాణం, ఆర్థిక వ్యవహారాలు, ఒప్పందాల అమలు, నిర్వహణ లో జరిగిన నిర్లక్ష్యం, అక్రమాలు, లోపాలపై దర్యాప్తు చేయడానికి నియమించబడింది.

**ఈ నివేదిక:**

- మోసం, లెక్కలు లేని ఖర్చులు, సరైన ప్రణాళిక లేకపోవడం, నిర్మాణ లోపాలు, నిర్వహణ లోపాలు ఉన్నాయని తీవ్రంగా పేర్కొంది.
- అప్పటి ముఖ్యమంత్రిపై ప్రధానంగా బాధ్యతను మోపింది.
- అనేక రాజకీయ, పరిపాలనా అధికారులు నియమావళులను పట్టించుకోకుండా ప్రజాధనాన్ని వృథా చేశారని పేర్కొంది.

**1. ప్రణాళికా లోపాలు:**

- ముఖ్యమంత్రి ఏకపక్ష నిర్ణయం: ప్రభుత్వం పూర్తిగా ఆమోదించని నిర్మాణ నిర్ణయాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ , నీటిపారుదల మంత్రి హరీష్ కలిసి తీసుకున్నారు.
- నిపుణుల నివేదికలు పక్కన పెట్టడం: జీవోఆర్టీ నెం. 28 ద్వారా ఏర్పాటు చేసిన కమిటీ మేడిగడ్డపై అభ్యంతరం తెలిపినా, ఆ నివేదికను పక్కన పెట్టారు.
- స్థల మార్పుపై తప్పుదారి పట్టే కారణం: "తుమ్మిడి హెట్టి వద్ద నీరు లేదు" అనే కారణం నిజం కాదు.
- కేబినెట్ ఆమోదం లేకుండా జీవోలు: మొదటి 3 జీవోలు (231233, తేదీ: 1.3.2016) కేబినెట్ ఆమోదం లేకుండా జారీ.
- ముఖ్యమంత్రి లేఖలో తప్పుగా ఖర్చు ప్రస్తావన: డిపిఆర్ పూర్తవకముందే రూ.71,436 కోట్ల ఖర్చు ప్రస్తావన.

**2. ఒప్పందాలు, నిర్మాణంలో లోపాలు:**

- తప్పుడు పద్ధతిలో ఒప్పందాలు: టర్న్‌కీ కాదు. సిడబ్ల్యుసి సిఫారసులను విస్మరించారు.
- అన్యాయముగా: ఖర్చులను అనవసరంగా పెంచుతూ, పనుల పరంగా మార్పులు చేసి, సంస్థలకు లాభాలు చేకూర్చారు.
- వ్యాప్కోస్ ను సంప్రదించకుండా ప్రాజెక్ట్ మార్పులు చేశారు. పర్సనల్ క్వార్టర్స్, గెస్ట్ హౌస్ వంటి అదనపు పనుల పేరుతో ఖర్చు పెంపు.

**3. నిర్వహణలో నిర్లక్ష్యం:**

- పూర్తిగా నిర్వహణ లేకపోవడం: మాన్సూన్ ముందుతరువాత తనిఖీలు, పరీక్షలు ఏమీలేవు.
- నీటిని నిలిపివేసి నష్టం కలిగించడం: స్టోరేజ్ కాకుండా డైవర్షన్ కోసం ఉన్న బారేజీలలో నీటిని నిలిపివేశారు.

**4. నాణ్యత నియంత్రణ లోపాలు:**

- **తప్పుడు డిజైన్:** నీరు ప్రవహించే నేలపై నిల్వ కోసం నిర్మాణం.
- **ప్రాథమిక అధ్యయనాలు జరగకపోవడం:** బ్యాక్‌వాటర్ స్టడీస్, జియోఫిజికల్ పరిశోధనలు మొదలైనవి జరగలేదు.

**5. కాంట్రాక్టర్లకు మేలు:**

- **తప్పుగా పూర్తి ధృవీకరణ పత్రాలు జారీ:** పూర్తి కాకపోయినా 'కంప్లీషన్ సర్టిఫికేట్'లు ఇచ్చారు.

**బాధ్యతలు:**

- **ముఖ్య బాధ్యత వహించినవారు:** కే. చంద్రశేఖర్ రావు: నేరుగా, పరోక్షంగా అన్ని అక్రమాలకు బాధ్యులు.
- **టీ. హరీష్ రావు:** నిపుణుల నివేదికలను పట్టించుకోలేదు.
- **ఈటల రాజేందర్:** ఆర్థిక నియంత్రణలో విఫలమయ్యారు.
- **ఎస్.కె. జోషి, స్మితా సబర్వాల్, మురళీధర్, హరిరామ్, వెంకటేశ్వర్లు, సుధాకర్ రెడ్డి, ఓంకార్ సింగ్ తదితర అధికారులు:** అనేక నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారు.

**ఇతర అధికారులు:**

- **బి. నాగేందర్ రావు:** నిర్వహణ విఫలమవడం, బాధ్యత ఇతరులపై మోపేందుకు ప్రయత్నించారు.
- **టి. ప్రమీల:** డ్యామ్ భద్రతలో నిర్లక్ష్యం.
- **అనిల్ కుమార్:** ఆదేశాలకు విరుద్ధంగా స్వచ్ఛందంగా పని చేశారు.
- **జె. శ్రీదేవి:** మోడల్ పరీక్షలు సరిగ్గా చేయలేదు.

**ఆర్థిక ప్రభావం:**


- **ప్రారంభ ఖర్చు:** రూ. 38,500 కోట్లు
- **సీఎం లేఖ ప్రకారం (2016):** రూ. 71,436 కోట్లు
- **మార్చి 2022 నాటికి:** రూ. 1,10,248.48 కోట్లు

**సిఫారసులు:**

- **ప్రభుత్వ నిధుల రికవరీ:** వ్యాప్కోస్ కు చెల్లించిన రూ. 677.67 లక్షలు తిరిగి వసూలు చేయాలి.
- **ఏజెన్సీలు అధికారులు కలిసి కుట్ర పన్నారు:** ప్రాజెక్టు పథకాన్ని దుర్వినియోగం చేసి తమకు లాభాలు తెచ్చుకునేలా కుట్ర పన్నారు.

**ఈ నివేదిక తేల్చిచెప్పిందేమిటంటే:**

- తెలంగాణ రాష్ట్రానికి జీవనాధారంగా భావించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ ఒక పెద్ద ఎత్తున పాలనా వైఫల్యం, సాంకేతిక నిర్లక్ష్యం, ఆర్థిక అవినీతితో నిండిన విఫల ప్రణాళికగా మిగిలిపోయిందని తేల్చింది.



## ఈటల తప్పుడు సమాచారం ఇచ్చారు!

**అప్పుడు ఆర్థిక మంత్రిగా నిర్లక్ష్యంగా వ్యవహరించారు.. తేల్చి చెప్పిన పీసీ ఘోష్ కమిషన్**

**హైదరాబాద్, మహా:** కాళేశ్వరంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికలో కీలక విషయాలు బయటకు వచ్చినట్లు తెలుస్తోంది. పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను అధ్యయనం చేసి చిన్న నివేదికను కమిటీ కేబినెట్‌కు సమర్పించారు. 650 పేజీల జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ రిపోర్ట్ ను అధ్యయనం చేసి 60 పేజీల సారాంశాన్ని తయారు చేసిన అధికారుల కమిటీ.. ఆ నివేదికను కేబినెట్‌కు సమర్పించింది. 60 పేజీల సంక్షిప్త నివేదికలో 32 సార్లు కేసీఆర్, 19 సార్లు హరీశ్ రావు, 5 సార్లు ఈటల పేరు ప్రస్తావన ఉన్నట్లుగా తెలుస్తోంది. బ్యారేజ్‌ల నిర్మాణానికి కేబినెట్ సబ్ కమిటీ సిఫారసు చేసిందని, కేబినెట్ అనుమతి ఉందని అప్పటి ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్ తప్పుడు సమాచారం ఇచ్చినట్లు కమిషన్ తన నివేదికలో ప్రస్తావించినట్లుగా తెలుస్తోంది. అప్పుడు ఆర్థిక మంత్రిగా ఉన్న ఈటల ఉదాసీనంగా, నిర్లక్ష్యంగా వ్యవహరించారని తప్పు పట్టింది. కొందరు అధికారులు తప్పుడు సాక్ష్యాలు సమర్పించారని, వారిపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి కమిషన్ సూచించింది.



## బీసీలకే 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామంటే మద్దతిస్తాం

మీకు చిత్తశుద్ధి ఉంటే ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్లు ఇవ్వొద్దు

ఢిల్లీలో ధర్నా పేరుతో కాంగ్రెస్ దొంగ నాటకాలు .. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు

**హైదరాబాద్, మహా:** బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్లు బీసీలకు పూర్తిగా ఇస్తే బీజేపీ మద్దతు ఇస్తుందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు స్పష్టం చేశారు. కాంగ్రెస్ దేశ రాజధాని ఢిల్లీలో ధర్నా పేరుతో దొంగ నాటకాలు చేస్తుందని, తెలంగాణలో చేసిన డ్రామాలతో రాజకీయ మైలేజ్ రావడం లేదని మరో రకమైన కుట్రలు చేస్తుందని మండిపడ్డారు. సోమవారం తన నివాసంలో మాట్లాడుతూ.. ఈప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండా కామారెడ్డి డిక్లరేషన్‌లో వాగ్దానం చేసిన విధంగా బీసీలకే ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీసీలను కాంగ్రెస్ పార్టీ అడుగడుగునా మోసం చేస్తూ రాజకీయ లబ్ది పొందేందుకు కుటిల ప్రయత్నాలు చేస్తుందని విరుచుక పడ్డారు. తెలంగాణలో స్థానిక ఎన్నికలు నిర్వహించకుండా రిజర్వేషన్ల పేరుతో కాలయాపన చేసి కేంద్రంపై నెట్టి గత ప్రభుత్వం చేసిన విధంగా రిజర్వేషన్లు అమలు చేసేందుకు ఎత్తులు వేస్తుందన్నారు. అసెంబ్లీలో బిల్లు పెట్టినప్పుడు ముస్లింలకు 10 శాతం ఇస్తామని చెప్పలేదని, అందుకే మద్దతు ఇచ్చామని, ముందు ఆమాట చెప్పి ఉంటే అప్పుడే బిల్లుకు దూరంగా ఉండేవారని తెలిపారు. భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీని బీసీలు నమ్మే ప్రస్తకి ఉండదని వ్యాఖ్యానించారు.

## భారత్‌పై మరిన్ని సుంకాలు విధిస్తా...

సంచలన ప్రకటన చేసిన డొనాల్డ్ ట్రంప్

మరోసారి ఆక్రోశం వెళ్లగక్కిన అమెరికా ప్రెసిడెంట్

**వాషింగ్టన్:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. భారత్‌పై మరోసారి తన ఆక్రోశాన్ని వెళ్లగక్కారు. ఇటీవల భారత్‌పై 25 శాతం ప్రతీకార సుంకం విధిస్తున్నట్లు ప్రకటించిన ట్రంప్.. తాజాగా మరిన్ని సుంకాలు విధిస్తానని హెచ్చరించారు. రష్యా నుంచి భారత్ భారీగా చమురు కొనుగోలు చేస్తోందని, ఆ చమురును మళ్లీ విక్రయిస్తోందన్నారు. బహిరంగ మార్కెట్‌లో చమురు విక్రయించి భారత్ లాభం గడిస్తోందంటూ ఆక్షేపించారు. భారత్ పెద్ద మొత్తంలో చమురు కొనుగోలు చేయడం వల్ల రష్యాకు భారీగా ఆర్థిక వనరులు చేకూరుతున్నాయని, అందుకే ఉక్రెయిన్‌తో యుద్ధం ఆపడం లేదని విమర్శించారు. ఈ మేరకు ఆయన సొంత సామాజిక మాధ్యమం ట్రూత్ సోషల్‌లో పోస్టు చేశారు. 'రష్యాతో యుద్ధం వల్ల ఉక్రెయిన్‌లో ఎంత మంది ప్రాణాలు కోల్పోతున్నారో వాళ్లకు అవసరం లేదు. అందుకే భారత్‌పై సుంకాలను మరింత పెంచబోతున్నాం' అని ట్రంప్ పేర్కొన్నారు.

## తప్పు మొత్తం కేసీఆర్ దే..

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

(మొదటిపేజీ తరువాయి)

అప్పుడు సీఎం, నీటిపారుదల మంత్రి రెండు ఆయనే అని తెలిపారు. 2016లో కాళేశ్వరం అగ్రిమెంట్ జరిగిందని, 2019లో పనులు ప్రారంభమయ్యాయని మంత్రి ఉత్తమ్ కుమార్ చెప్పుకొచ్చారు. 2023 అక్టోబర్‌లో మేడిగడ్డ కుంగిపోయిందన్నారు.

**విచారణలో ఏం ఉంది..**

రాజకీయాల అంశాలతో సంబంధం లేకుండా పీసీ ఘోష్ కమిషన్ వేశామని మంత్రి ఉత్తమ్ కుమార్ తెలిపారు. కమిషన్ 605 పేజీలతో కూడిన రిపోర్ట్‌ను ప్రభుత్వానికి ఇచ్చిందని చెప్పారు. రిపోర్ట్ అధ్యయనానికి ముగ్గురు అధికారులతో కమిటీ వేసినట్లు పేర్కొన్నారు. నివేదికను 25 పేజీలకు కుదించి కమిటీ క్లుప్తంగా అందించిందన్నారు. మేడిగడ్డ బ్యారేజీలో అనేక లోపాలున్నాయని ఎన్డీఎస్ ఏ కూడా చెప్పిందని స్పష్టం చేశారు. డిజైన్, నిర్మాణం, నిర్వహణలో లోపాలున్నాయని స్పష్టం చేసిందని అన్నారు. కాళేశ్వరం కమిషన్ నివేదికపై కేబినెట్‌లో చర్చించినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు.

## కాళేశ్వరం కమిషన్ కాదు.. కాంగ్రెస్ కమిషన్

కొందరు నాయకుల అరెస్ట్ లు ఉండొచ్చు.. భయపడొద్దు

కాళేశ్వరం ప్రయోజనాలు ప్రజలకు వివరించాలి

ఫామ్ హౌజ్ లో ముఖ్యనేతలతో భేటీలో కేసీఆర్.. నేడు హరీష్ పవర్ పాయింట్ ప్రజంటేషన్

(మొదటిపేజీ తరువాయి)

ఈ సందర్భంగా మాజీ సీఎం కేసీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్ ఊహించినదేనని స్పష్టం చేశారు. దీనిపై ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కొంత మంది బీఆర్ఎస్ నేతలను అరెస్ట్ చేయవచ్చు.. భయపడ వద్దని వారికి సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ పనికిరాదన్నవాడు అజ్ఞాని అని ఆయన అభివర్ణించారు. కాంగ్రెస్ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని బీఆర్ఎస్ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ ప్రయోజనాలను ప్రజలకు వివరించాలని సూచించారు. కేసీఆర్ తో సోమవారం కేటీఆర్ తో పాటు హరీష్‌రావు, నిరంజన్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, జగదీష్ రెడ్డి తదితరులు భేటీ అయ్యారు. మరోవైపు మంత్రి ఉత్తమ్ కు కౌంటర్ గా హరీష్ మంగళవారం పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇవ్వనున్నారు.

## మహ్మాద్ సిరాజ్ అద్భుతం

ఐదో టెస్టులో టీమిండియా సంచలన విజయం

6 పరుగుల తేడాతో విక్టరీ.. ఐదు టెస్ట్‌ల సిరీస్ 22తో సమం

కీలక వికెట్లు పడగొట్టి ఇంగ్లండ్ పతనాన్ని శాసించిన సిరాజ్



**స్పోర్ట్స్, మహా:** ఇంగ్లండ్ పర్యటనను టీమిండియా చిరస్మరణీయమైన విజయంతో ముగించింది. ఉత్కంఠకే ఊపిరి అందని రీతిలో సాగిన ఆఖరి టెస్ట్‌లో అద్భుత ప్రదర్శన కనబర్చిన టీమిండియా 6 పరుగుల తేడాతో విజయం సాధించింది. 339/6 ఓవర్ నైట్ స్కోర్‌తో ఆఖరి రోజు ఆటను ప్రారంభించిన ఇంగ్లండ్.. 85.1 ఓవర్లలో 367 పరుగులకు ఆలౌటైంది. మహమ్మద్ సిరాజ్ (5/104) ఐదు వికెట్లతో భారత విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఈ గెలుపుతో ఐదు టెస్ట్‌ల సిరీస్ 22తో సమంగా నిలిచింది. ఈ ఐదు టెస్ట్‌ల సిరీస్ చరిత్రలోనే ది బెస్ట్‌గా నిలిచింది.

**సిరాజ్ అద్భుతం..**

ఆఖరి రోజు ఆటను ప్రారంభించిన ఇంగ్లండ్ ఇన్నింగ్స్‌ను జెమీ ఓవర్టన్ రెండు బౌండరీలతో దూకుడుగా ప్రారంభించాడు. కానీ సిరాజ్.. జెమీ స్మిత్(2)ను క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చి భారత శిభిరంలో ఆశలు రేకెత్తించాడు. తన మరుసటి ఓవర్‌లో దూకుడుగా ఆడిన జెమీ ఓవర్టన్(9)ను సిరాజ్ వికెట్ల ముందు బోల్తా కొట్టించాడు. జోష్ టంగ్(0)ను స్టన్నింగ్ యార్కర్‌తో ప్రసిధ్ కృష్ణ క్లీన్ బౌల్డ్ చేశాడు. దాంతో మ్యాచ్ ఉత్కంఠగా మారగా.. జట్టు కోసం తీవ్ర గాయంతో క్రిస్ వోక్స్ బ్యాటింగ్‌కు దిగాడు.ఒంటి చేత్తోనే బ్యాటింగ్ చేసేందుకు సాహసం చేశాడు. వోక్స్ సాయంతో అట్కిన్సన్ జట్టు విజయం కోసం పోరాడాడు. సిరాజ్ బౌలింగ్‌లో అతను భారీ షాట్ కొట్టగా.. బౌండరీ లైన్‌పై ఆకష్‌దీప్ క్యాచ్ వదిలేసాడు. దాంతో అది సిక్సర్‌గా మారింది. ఆ తర్వాతి మూడు బంతులను డాట్ అవ్వగా.. ఆఖరి బంతికి బై రూపంలో సింగిల్ వచ్చింది. దాంతో మళ్లీ అట్కిన్సన్ స్ట్రైకింగ్‌లోకి వచ్చాడు.

**జో రూట్, హ్యారీ బ్రూక్‌ల జోరు..**

ప్రసిధ్ కృష్ణ బౌలింగ్‌లో అట్కిన్సన్ మూడు పరుగులు చేసి మళ్లీ స్ట్రైక్ తీసుకున్నాడు. కానీ సిరాజ్.. అట్కిన్సన్‌ను క్లీన్ బౌల్డ్ చేసి భారత విజయాన్ని లాంఛనం చేశాడు. బంతి బంతికి సమీకరణం మారిన ఈ మ్యాచ్‌లో విజయం టీమిండియానే వరించింది. మహమ్మద్ సిరాజ్ ఒంటి చేత్తో టీమిండియా ఓటమిని తప్పించాడు. సెంచరీలతో చెలరేగిన జో రూట్, హ్యారీ బ్రూక్‌లు ఔటవ్వడం ఈ మ్యాచ్‌కు టర్నింగ్ పాయింట్‌గా మారింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ 224 పరుగులు చేయగా.. ఇంగ్లండ్ 247 పరుగులకు ఆలౌటైంది. అనంతరం భారత్ రెండో ఇన్నింగ్స్‌లో 396 పరుగుల భారీ స్కోర్ చేసి 374 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది.

## మెగా కోడలు ఉపాసనకు కీలక బాధ్యతలు

**స్పోర్ట్స్ హబ్ ఆఫ్ తెలంగాణ కో ఛైర్మన్ గా నియామకం**

**సంతోషం వ్యక్తం చేసిన ఉపాసన**



**హైదరాబాద్, మహా :** మెగా ఇంటి కోడలు, రాంచరణ్ సతీమణికి తెలంగాణ ప్రభుత్వం కీలక బాధ్యతలు అప్పగించింది. ముఖ్యమంత్రి రేవంత్ తనకు అప్పగించిన బాధ్యతల పట్ల ఉపాసన సంతోషం వ్యక్తం చేసారు. సీఎం కు ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణలో క్రీడా రంగాన్ని మరింత అభివృద్ధి చేసే లక్ష్యంతో కాంగ్రెస్ సర్కార్ 'స్పోర్ట్స్ పాలసీ 2025'ను తీసుకొచ్చిన రేవంత్ ప్రభుత్వం తాజాగా 'స్పోర్ట్స్ హబ్ ఆఫ్ తెలంగాణ'ను ఏర్పాటు చేసింది. ఈ సంస్థకు చైర్మన్‌గా సంజీవ్ గోయెంకాను నియమించింది. మెగా కోడలు ఉపాసన కామినేనిని కో చైర్మన్‌గా నియమించింది. తెలంగాణ ప్రభుత్వం తాజాగా ఉపాసనకు బాధ్యతలు కేటాయిస్తూ అధికారికంగా ఉత్తర్వులు కూడా జారీ చేసింది. ఈ బాధ్యతల కేటాయింపుపైన ఉపాసన స్పందించారు. స్పోర్ట్స్ హబ్ ఆఫ్ తెలంగాణకు తనను కో చైర్మన్‌గా నియమించటంపై ఉపాసన సంతోషం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ మేరకు తన సోషల్ మీడియా ఖాతాలో ఓ పోస్టు పెట్టారు. ఈ నియామకం తనకు ఎంతో గౌరవాన్ని ఇచ్చిందని పేర్కొన్నారు. తనకు సంజీవ్ గోయెంకాతో కలిసి పనిచేసే అవకాశం రావటం మరింత గౌరవంగా భావిస్తున్నట్లు ఉపాసన పేర్కొన్నారు. స్పోర్ట్ క్లబ్ ఆఫ్ తెలంగాణ బోర్డు సభ్యులుగా సన్ టీవీ నెట్‌వర్క్, సన్ రైజర్స్ హైదరాబాద్ యజమాని కావ్యా మారన్, ప్రముఖ క్రికెటర్ కపిల్ దేవ్, పుల్లెల గోపిచంద్, భూటియా, అభినవ్ బింద్రా, రవికాంత్ రెడ్డి తదితరులను నియమిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. క్రీడల్లో తెలంగాణను దేశానికి రోల్ మాడల్‌గా నిలపాలన్న సంకల్పంతో క్రీడా విధానం తెచ్చామని ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఈ విధానంలో రాజకీయ జోక్యం తగ్గించాలన్న ఉద్దేశంతోనే ప్రైవేటు పబ్లిక్ భాగస్వామ్యంతో క్రీడాపాలసీని రూపొందించామని తెలిపారు. క్రీడా రంగాన్ని ప్రోత్సహిస్తున్నకార్పొరేట్ సంస్థలు, ఆ రంగంలో విశేష అనుభవం ఉన్న వారిని ఆహ్వానించే ఒక బోర్డును ఏర్పాటు చేసినట్టు చెప్పారు. రానున్న రోజుల్లో మంచి క్రీడాకారులను తయారు చేయాలన్న లక్ష్యంతో ఈ పాలసీ తీసుకొచ్చినట్లు ముఖ్యమంత్రి రేవంత్ వెల్లడించారు.

## బీసీ బిల్లు కోసం చలో ఢిల్లీ

కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు రాష్ట్ర నేతలు హస్తిన బాట

నేడు పార్లమెంటులో కాంగ్రెస్ ఎంపీలు వాయిదా తీర్మానం

6న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నా.. 7న రాష్ట్రపతికి వినతిపత్రం

రిజర్వేషన్లను రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించినా కేంద్రం మోకాలడ్డుతోంది: మీనాక్షి



**హైదరాబాద్, మహా:** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం కాంగ్రెస్ పార్టీ 'చలో ఢిల్లీ' కార్యక్రమం సిద్ధమైంది. రాష్ట్ర నేతలు చర్లపల్లి నుంచి ప్రత్యేక రైలులో ఢిల్లీ బయలుదేరారు. చర్లపల్లి రైల్వేస్టేషన్‌లో ఏఐసీసీ తెలంగాణ ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి జెండా ఊపి రైలును ప్రారంభించారు. వీరితో పాటు కాంగ్రెస్ శ్రేణులంతా ఢిల్లీకి బయల్దేరి వెళ్లారు. బీసీ రిజర్వేషన్ల బిల్లును రాష్ట్రపతి ఆమోదించాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. ఇందులో భాగంగా బిల్లుకు ఆమోదం తెలపాలని కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు ఈ నెల 5, 6, 7 తేదీల్లో హస్తినలో చేపట్టిన ఆందోళన కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనాల్సిందిగా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పిలుపునిచ్చింది. 6న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నా చేపట్టనున్నారు. ప్రతి జిల్లా నుంచి 25 మంది చొప్పున రైలులో వెళ్లారు. బీసీ రిజర్వేషన్ పెంపుపై చర్చ కోరుతూ నేడు పార్లమెంటులో కాంగ్రెస్ ఎంపీలు వాయిదా తీర్మానం ఇవ్వనున్నారు. ఈ నెల 7న ఆ పార్టీ నేతలు రాష్ట్రపతిని కలిసి వినతిపత్రం ఇవ్వనున్నారు. ఈ సందర్భంగా మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ.. బీసీ రిజర్వేషన్లను రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించినా కేంద్రం మోకాలడ్డుతోందని విమర్శించారు. రిజర్వేషన్లను సాధించే వరకు పోరాటం చేస్తామన్నారు.

**రిజర్వేషన్లు సాధించాలన్న పట్టుదలతో..**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేంత వరకూ విశ్రమించరాదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ నిర్ణయం తీసుకున్నారు. బీసీలకు రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళతామని ముఖ్యమంత్రి చెప్పిన సంగతి తెలిసిందే. కాగా సెప్టెంబర్ నెలాఖరులోగా ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఆదేశించింది. ఇక ముసాయిదా ఆర్డినెన్స్‌కు ఆమోదం తెలిపి గవర్నర్‌కు పంపించగా, గవర్నర్ న్యాయ సలహా కోసం పంపించారు. బిసి రిజర్వేషన్ల బిల్లు కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉండగా, ఆర్డినెన్స్‌కు చట్టపరమైన చిక్కులు ఏమైనా ఎదురవుతాయా? అనే విషయంపై స్పష్టత ఇవ్వాల్సిందిగా ఆ ముసాయిదా ఆర్డినెన్స్‌ను గవర్నర్ కేంద్ర హోం మంత్రిత్వ శాఖకు పంపించారు. ఇలా బీసీల రిజర్వేషన్లపై జాప్యం జరుగుతున్నదని భావించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు హస్తిన బాట పట్టారు. బీసీలకు ఇచ్చిన మాట ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల లోగా రిజర్వేషన్లు సాధించాలన్న పట్టుదలతో ఉన్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్‌కు ఇబ్బందికరమైన పరిస్థితి నెలకొంది. ఒకవైపు కోర్టు ఆదేశం, మరో వైపు ప్రజలకు ఇచ్చిన హామీ నెరవేరకుండా ఎన్నికలకు వెళితే ప్రతిపక్షాలకు విమర్శించేందుకు ఆయుధాన్ని అందించినట్లు అవుతుందన్న ఆందోళన పార్టీ నేతల్లో కనిపిస్తున్నది.